# సాంఘిక శాస్త్ర సందేహము – సమాధానము.

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్స్






**సందేహం: హెలికాప్టర్ మనీ (Helicopter Money) అంటే ఏమిటి?**

**సమాధానం:** దేశంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి **'హెలికాప్టర్ మనీ'** అంశాన్ని పరిశీలించాలని తెలంగాణా ముఖ్యమంత్రి K.చంద్రశేఖర్‌రావు శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీకి సూచించారు.దీంతో **'హెలికాప్టర్ మనీ'** అంటే ఏమిటి అన్నదానిపై చర్చ మొదలైంది. ఆర్థిక పరిభాషలో అత్యంత అరుదైన పదం ఇది. "హెలికాప్టర్ నుంచి డబ్బును వెదజల్లితే ఎలా ఉంటుందో.". అదే రీతిలో కేంద్ర ప్రభుత్వాలు, బ్యాంకులు నగదు నిల్వలను మార్కెట్‌లోకి తీసుకురావడాన్ని **'హెలికాప్టర్ మనీ'** అంటారు.ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు వారికి తక్కువ వడ్డీకి నగదు అందజేస్తారు. వస్తువుల రేట్లు పడిపోయి మార్కెట్లు సంక్షోభంలోకి జారకుండా ఆర్థిక సమతుల్యత సాధించడం హెలికాప్టర్ మనీ ఉద్దేశం.చరిత్రలో మొదటిసారి ప్రముఖ ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రైడ్‌మన్ 1969లో హెలికాప్టర్ మనీ విధానాన్ని ప్రతిపాదించారు. కానీ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చైర్మన్ బెన్ బెర్నాంకి దీనిని 2002లో ప్రాచుర్యంలోకి తెచ్చారు.కాగా 2003లో జపాన్ సంక్షోభ సమయంలో దీనిని ఉపయోగించారు. సాధారణం గా ఆర్థికరంగంపై ద్రవ్యోల్బణం (ఇన్‌ఫ్లేషన్), ప్రతి ద్రవ్యోల్బణం (డిఫ్లేషన్) తీవ్ర ప్రభావం చూపుతాయి.ధరలు పెరుగడం ద్రవ్యోల్బణానికి దారితీస్తే.. కొనుగోలు శక్తి తగ్గి ధరలు పడిపోవడం ప్రతి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.ఏది ఎక్కువైనా, ఏది తక్కువైనా ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. ఈ స్థితిలో ఆర్థిక సమతుల్యత సాధించడానికి ప్రభుత్వాలు రకరకాల ప్రయత్నాలు చేస్తాయి. హెలికాప్టర్ మనీ కొన్ని సందర్భాలలో క్వాంటిటేటివ్ ఈజింగ్‌గా పనిచేస్తుంది. వడ్డీరేట్లు జీరోస్థాయికి చేరుకొని ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు నగదు నిల్వలను విస్తృతంగా వినియోగంలోకి తెచ్చి వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చేస్తారు.దీనిద్వారా ప్రజల కొనుగోలుశక్తి పెరిగి మార్కెట్లు పుంజుకుంటాయి.ఇది ఆర్థిక విధానంలో పూర్తిగా భిన్నమైన పద్ధతి. ఆర్థిక అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు నిధులను భారీగా విడుదల చేసి, అవి నేరుగా వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం ఇందులో భాగం.ప్రస్తుతం డిఫ్లేషన్ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున దానిని అడ్డుకోవడానికి హెలికాప్టర్ మనీ విధానం అవసరమని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.నగదు నిల్వలను మార్కెట్‌లోకి విరివిగా అందుబాటులోకి తెచ్చి ఆర్థిక వ్యవస్థను స్థిరపరచడం మంచి మార్గమని ప్రముఖ ఆర్థిక నిపుణుడు నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పెంచితే మరోవైపు ఆయా రాష్ట్రాల మొత్తం సంపద (జీఎస్డీపీ)లో 5శాతం వరకు అప్పులు తీసుకునే విధంగా 'ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బీఎం) పరిమితిని మూడు నుంచి ఐదు శాతానికి పెంచాలని సీఎం కేసీఆర్ సూచించారు.రాష్ట్రాల జీఎస్డీపీలో మూడు శాతం వరకు ప్రతి ఏడాది అప్పు తీసుకోవడానికి అనుమతి ఉంటుంది.రెవెన్యూ లోటు లేకుండా స్థిరంగా ఆదాయం పెంచుకుంటున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు కేంద్రం 3 నుంచి 3.25 లేదా 3.5 శాతం వరకు అప్పులు తీసుకోవడానికి అనుమతినిస్తుంది.ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో రాష్ట్రాలు తమ జీఎస్డీపీలో రెండు శాతం ఎక్కువ అప్పు తీసుకోగలిగితే మార్కెట్లను ఉత్తేజపరచవచ్చు. For more details: https://youtu.be/P_5Hm-KarGc

www.bestsocialteacher.com

"బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు" అడ్మిన్, కెయస్వీకృష్ణారెడ్డి 9492146689
ఈ గ్రూపు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మాత్రమే
Don't upload this pdf in any other websites.
https://www.bestsocialteacher.com/